ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుతో పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

సంజయ్ కల్వకుంట్లకు పెన్షనర్స్ సంఘీభావం

కోరుట్ల, అక్టోబర్ 19: పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ సంఘ భవనంలో గురువారం తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీకి సంఘీభావం తెలిపారు. ఈమేరకు ఆసంఘం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆయా సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌ను కలిసి ఆత్మీయ సన్మానం చేశారు. కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు బాదినేని రాజేందర్, సంఘం పట్టణాధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్‌పల్లి డివిజన్ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి, ప్రతినిధులు రాజ్‌మోహన్, సైఫొద్దీన్, కమలాకర్, ప్రకాశ్ రావు, నర్సయ్య, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలిని ఓటు వేయాలని కోరుతున్న ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బొడ్డు బాలు

అవ్వా.. కారు గుర్తుకే ఓటెయ్యి..

కథలాపూర్, అక్టోబర్ 19: చింతకుంట గ్రామంలో వేములవాడ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహారావుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఓ వృద్ధురాలు వద్దకు వెళ్లి అవ్వా.. కారు గుర్తుకు ఓటెయ్యి అని కోరారు. అలాగే గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

దుర్గామాతకు వెండి చీర, కిరీటం బహూకరణ

అమ్మవారికి వెండి చీర, వెండి కిరీటం బహూకరిస్తున్న భక్తులు

కోరుట్ల, అక్టోబర్ 19: పట్టణంలోని దుర్గా దేవాలయంలో కొలువు దీరిన అమ్మవారికి భక్తులు గురువారం వెండి ఆభరణాలను బహూకరించారు. భక్తులు వాసం శివప్రసాద్, భారతి, రణధీర్, సుష్మిత, బాస శ్రీనివాస్‌రావు, లక్ష్మీ దంపతులు వారి నివాసం నుంచి వెండి చీర, కిరీటంతో శోభాయాత్రగా వచ్చి దుర్గా అమ్మవారికి సమర్పించారు. ఇక్కడ మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేశ్, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కేపీఎస్ విద్యార్థులు

కోరుట్ల, అక్టోబర్ 19: పట్టణంలోని కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. బుధవారం మెట్‌పల్లి స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 2 కిలోమీటర్ల విభాగంలో వనజ మొదటి స్థానం, సారిక రెండో స్థానం, మూడు కిలోమీటర్ల విభాగంలో హరిణి రెండో స్థానం, విశ్వని మూడో స్థానం, 200 మీటర్ల రన్నింగ్ విభాగంలో హర్షవర్ధిని రెండో స్థానం, రెండు కిలోమీటర్ల విభాగంలో పాఠశాలకు చెందిన విద్యార్థిని వనజ మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేశ్ తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల అందజేత

మారుతీనగర్, అక్టోబర్ 19: దసరా పండుగ సందర్భంగా 23వ వార్డు కౌన్సిలర్ ఒజ్జెల బుచ్చిరెడ్డి మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు గురువారం దుస్తులను పంపిణీ చేశారు. వార్డులోని నిత్యం పారిశుధ్య పనులు చేపడుతున్న కార్మికులకు దుస్తులను అందజేసి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఇక్కడ ప్రజాప్రతినిధులు, కార్మికులు, తదితరులున్నారు.

కోరుట్లలో రూ.5లక్షల నగదు పట్టివేత

కోరుట్ల, అక్టోబర్ 19: పట్టణంలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా కారులో తరలిస్తున్న రూ.5 లక్షల నగదును పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. కోరుట్ల ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని పోచమ్మ ఆలయం సమీపంలో ఓ వ్యక్తి కారులో నగదు తరలిస్తుండగా వాహనం తనిఖీ చేయడంతో నగదు లభ్యమైంది. నగదుకు సంబంధించి సరైన ఆధారాలు చూపకపోవడంతో ఉన్నతాధికారుల అదేశాల మేరకు ఎన్నికల అధికారుల అప్పగించారు. ఇక్కడ సీఐ ప్రవీణ్‌కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి ప్రవీణ్, సిబ్బంది ఉన్నారు.

ఇబ్రహీంపట్నంలో రూ.3 లక్షలు..

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 19: ఇబ్రహీంపట్నం, వర్షకొండ గ్రామాల వద్ద గురువారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం నుంచి వర్షకొండకు బైక్‌పై వెళ్తున్న ఒ వ్యక్తి దగ్గర తనిఖీల్లో రూ.3 లక్షలు పట్టుబడ్డాయి. నగదును సీజ్ చేసి గ్రీవెన్స్ సెల్ అధికారులకు అప్పగిస్తున్నట్లు సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ ఉమాసాగర్ తెలిపారు.

నగదు, హ్యాండ్ బ్యాగులు సీజ్

కొడిమ్యాల, అక్టోబర్ 19: చెప్యాల ఎక్స్‌రోడ్డు నుంచి దొంగలమర్రి చెక్ పోస్ట్ వెళ్లేదారిలో జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారిపై పోలీసులు తనిఖీ చేపట్టారు. ఎలాంటి ఆధారాలు లేకుండా వాహనంలో తీసుకెళ్తున్న రూ.80 వేలు, దొంగలమర్రి చెక్ పోస్టు వద్ద రూ.66 వేల విలువైన హ్యాండ్ బ్యాగులను పట్టుకున్నట్లు ఎస్ఐ వెంకట్రావ్ తెలిపారు.

మాదాపూర్‌లో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

దుర్గామాతకు ఎమ్మెల్యే పూజలు

కోరుట్ల రూరల్, అక్టోబర్ 19: మాదాపూర్ గ్రామంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయగా వేదపండితులు ఆశీర్వదించారు. కాగా బుధవారం రాత్రి దుర్గామాతకు తెప్పోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సర్పంచుల ఫోరం గౌరవాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, సహకార సంఘం అధ్యక్షుడు గడ్డం ఆదిరెడ్డి, ఆదర్శ యూత్ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చల్మెడకు అవకాశమివ్వండి

భీమారంలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ నాయకులు

మేడిపల్లి, అక్టోబర్ 19: కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడ లక్ష్మీనర్సింహారావును గెలిపించాలని, చల్మెడకు అవకాశం ఇవ్వాలని సర్పంచ్ చెక్కపెల్లి అరుణ పిలుపునిచ్చారు. గురువారం భీమారం మండల కేంద్రంలో చల్మెడ లక్ష్మీనర్సింహారావును గెలిపించాలని ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్, ఎంపీటీసీలు పల్లి అర్జున్, మకిలి దాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, నాయకులు ఉదగిరి ఆదిరెడ్డి, రావు శ్రీనివాస్‌రావు, అంగడి ఆనంద్‌కుమార్, చెక్కపెల్లి రఘు, ఉత్కం శంకర్ గౌడ్, నాంచారి రాజేందర్, అంకం విజయసాగర్, సుధవేని భూమేశ్‌గౌడ్, బంగారు దీపక్, దురిశెట్టి లక్ష్మణ్‌కుమార్, ఎండీ రాజబోస్, దేశవేని కృష్ణ పాల్గొన్నారు.

'జ్ఞానోదయ'లో బతుకమ్మ సంబురాలు

పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, డైరెక్టర్లు కమలాకర్, వేణుగోపాల్, మహేందర్, ప్రిన్సిపాల్ సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఉపన్యాసకులు తదితరులు పాల్గొన్నారు. *- మెట్‌పల్లి, అక్టోబర్ 19*

పెగడపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

పెగడపల్లి, అక్టోబర్ 19: మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ముందుగా ఆంజనేయ స్వామి ఆలయంలో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించడంతో పాటు, మంత్రి ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలుపొందాలని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి, ధర్మపురి ఎమ్మెల్యేగా మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేపట్టారు. దీంతో పాటు నందగిరి గ్రామంలో పార్టీ నాయకులు కూడా ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ మేర్గు శ్రీనివాస్, ఎంపీటీసీ బొమ్మెన జమున-స్వామి, మాజీ వైస్ ఎంపీపీ మాదారపు కరుణాకర్‌రావు, బీఆర్ఎస్ ఇన్‌చార్జి నారెడ్డి రాజిరెడ్డి, పార్టీ పట్టణాధ్యక్షుడు బోగ లక్ష్మీనారాయణ, నందగిరి గ్రామ అధ్యక్షుడు మాల రవి, నాయకులు గంధ్ర ప్రవీణ్‌రావు, తోడేటి లోకేశ్, బత్తుల ప్రదీప్, పెద్ది రమేశ్, పొనుగోటి శాంతపురావు, రౌట్ల లచ్చయ్య, అనంతుల మునీందర్, ఏడుమ్యాకల పద్మ, జమున, గంగవ్వతోపాటు తదితరులున్నారు.

కొప్పులను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

గుంజపడుగులో సమావేశమైన బీఆర్ఎస్ కార్యకర్తలు

గొల్లపల్లి, అక్టోబర్ 19: ప్రజల కష్టసుఖాల్లో తోడుండే నాయకుడు కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని గొల్లపల్లి ప్యాక్స్ అధ్యక్షుడు రాజుసుమన్‌రావు, బీఆర్ఎస్ మండల కో ఆర్డినేటర్ గంగాధర్ పేర్కొన్నారు. గురువారం గుంజపడుగు, గంగాదేవిపల్లి గ్రామాల్లో ఆయా గ్రామ శాఖల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మంత్రి ఈశ్వర్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందిరపై ఉందన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పని చేసి ఈశ్వర్ గెలుపునకు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు రమేశ్, ప్యాక్స్ ఉపాధ్యక్షుడు తిరుపతి, సర్పంచ్ సుజాత, రవి, ఎంపీటీసీ రాజ్యలక్ష్మి రవి తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ తొక్కండి.. ఆరోగ్యంగా ఉండండి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 19: నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వాల్గోట్ కిషన్ ఫకీర్ కొండాపూర్‌లో సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యానికి కలిగే లాభాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అనేక గ్రామాల్లో సైకిల్‌పై పర్యటిస్తూ సైకిల్ తొక్కడంపై కలిగే లాభాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఖానాపూర్ సైక్లింగ్ క్లబ్ కన్వీనర్ శ్రీరాములు, నాయకులు దేవయ్య, వెంకరమణ, నర్సయ్య, సంజీవ్, ప్రవీణ్, దేవన్న, గ్రామస్తులు ఉన్నారు.